

## చాంప్ ఆర్సీబీ

డబ్ల్యూపీఎల్ టైటిల్ తొలిసారి కైవసం

ఫైనల్లో ఢిల్లీపై ఘన విజయం > 10


మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

సోమవారం MONDAY 18.3.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+4 Pages: 10+4 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 283 ‖ వెల (Price) రూ.6.50 | నవమి

సోమవారం, సూర్యోదయం: 6-22, సూర్యాస్తమయం: 6-27. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం శిశిర రుతువు ఫాల్గుణ మాసం శుక్ల పక్షం తిథి: నవమి రాత్రి 10-49 వరకు. నక్షత్రం: ఆరుద్ర సాయంత్రం 6-11 వరకు. వర్జ్యం: లేదు. రాహుకాలం: ఉదయం 7-52 నుంచి ఉదయం 9-23 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-48 నుంచి పగలు 1-36 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 3-12 నుంచి సాయంత్రం 4-01 వరకు. అమృతకాలం: ఉదయం 7-35 నుంచి ఉదయం 9-17 వరకు.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


## వారెంటీలేని 6 గ్యారెంటీలు!

**చట్టబద్ధత హామీ ఏమైంది?**

**మ్యానిఫెస్టోను తుంగలో తొక్కారు**

**రాష్ట్రంలో మళ్లీ వ్యవసాయ సంక్షోభం**

**రైతులు, పేదలను పట్టించుకోరా?**

**ఈ ప్రభుత్వం ఇంకెవరి కోసం?**

**100రోజుల పాలనపై హరీశ్ ఫైర్**



ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తీరా అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని చట్టుబండలుగా మార్చేసిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. 2004, 2009 ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను విస్మరించిన విధంగానే 2023 మ్యానిఫెస్టోను కూడా తుంగలో తొక్కిందని మండిపడ్డారు.

*ఇచ్చిన హామీలు నెరవేర్చే నైజం తమదికాదని మరోసారి నిరూపించుకుంటున్నదని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యాల్లో రైతులు, మహిళలు, పేదలు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.*

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో మళ్లీ వ్యవసాయ సంక్షోభం మొదలైందని ఆందోళన వ్యక్తంచేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీడు భూములు కూడా సస్యశ్యామలంగా మారితే, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వాకాల వల్ల నేడు పచ్చని పంట పొలాలు నీళ్లు, కరెంటు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

*కాంగ్రెస్ పాలనకు వంద రోజులు పూర్తయిన సందర్భంగా హరీశ్‌రావు రాసిన ప్రత్యేక వ్యాసం వేదికలో..*

## జేఈఈ, నీట్ పరీక్షలు యథాతథం

ప్రకటించిన షెడ్యూల్ ప్రకారమే పరీక్షలు: ఎన్టీఏ

ఏప్రిల్ 4 – 15 మధ్య జేఈఈ మెయిన్ సెషన్ 2 > 6

## క్యాటరాక్ట్‌కు సరైన మందు.. పసుపు, అల్లం

ఆయుర్వేద దినుసులకు కంటి శుక్లాల సమస్యను తగ్గించే శక్తి

జాతీయ పోషకాహార సంస్థ అధ్యయనంలో వెల్లడి > 6









● **ఎండిన పంటకు మంట..**



లక్షలు వెచ్చించి సాగుచేసిన పంట కండ్లముందే ఎండుతుంటే తల్లడిల్లిన నల్లగొండ జిల్లా యాద్గార్‌పల్లి రైతు మల్లెబోయిన సైదులు పెంచిన చేతులతోనే పొలానికి నిప్పుపెట్టాడు. పొట్టదశకు వచ్చాక పంటకు నీరందకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నాడు.

● **రాళ్ల వానతో తంటా..**



శనివారం రాత్రి రెండుగంటలపాటు కురిసిన అకాల వర్షం పంటలను దారుణంగా దెబ్బతీసింది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏకధాటిగా కురిసిన వర్షానికి వందల గ్రామాల్లో పంటలు ధ్వంసమయ్యాయి. పొతంగల్–లింగాపూర్ మధ్య నేలవాలిన వరిపైరు.

## అకాల వర్షం రైతన్న ఆగం

బీభత్సం సృష్టించిన వడగండ్ల వాన.. పలు జిల్లాల్లో పంటలకు తీవ్రనష్టం

కామారెడ్డిలో 20,071 ఎకరాలు, నిజామాబాద్‌లో 6,058 ఎకరాలు

సిరిసిల్లలో 500 ఎకరాల్లో దెబ్బతిన్న వరి, గోధుమ, మామిడి, ఉల్లి పంటలు

2 గంటలపాటు ఈదురు గాలుల బీభత్సం.. రైతులను ఆదుకోవాలి: పోచారం > 5

## ఆర్థిక ఇబ్బందులతో రైతు ఆత్మహత్య



**జనగామ జిల్లా కోతులాబాద్‌లో విషాదం**

# పాలమూరుకు బ్రేక్!

## ప్రాజెక్టుకు అనుమతుల ప్రక్రియను నిలిపివేసిన కేంద్రం

కృష్ణా ట్రిబ్యునల్ అవార్డు తేలేవరకూ అంతే

సర్కారుకు తేల్చిచెప్పిన కేంద్ర జల్‌శక్తి శాఖ

సీఎం కార్యాలయానికి నెలక్రితమే జవాబు

**ఆర్టీఐతో వెలుగులోకి సమాచారం**



*పాలమూరు ప్రాజెక్టు పూర్తి చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం మొక్కవోని దీక్షతో చేపట్టిన ప్రయత్నాలను కాంగ్రెస్ సర్కారు కొనసాగించకుండా చేతులెత్తేసింది. అనుమతుల కోసం వినతిపత్రం ఇచ్చి చేతులు దులుపుకున్నదే తప్ప పకడ్బందీ చర్యలు చేపట్టలేదు. ఫలితంగా కేంద్రం అనుమతుల ప్రక్రియను నిలిపివేసింది. కృష్ణా ట్రిబ్యునల్ అవార్డు తేలేవరకూ ఇంతేసంగతులని తేల్చేసింది.*

హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): పాలమూరు బిడ్డల దశాబ్దాల కలను సాకారం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి అనుమతుల ప్రక్రియకు బ్రేక్ పడింది. ట్రిబ్యునల్ అవార్డు తేలేవరకు పీఆర్ఎల్ఐఎస్ డీపీఆర్‌ను పరిశీలించలేమని కేంద్ర జల్‌శక్తి శాఖ తేల్చిచెప్పింది. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయహోదాను ఇవ్వాలని, ప్రాజెక్టుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌కు జనవరి 4న సీఎం రేవంత్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు. అయితే సీఎం చేసిన వినతి, ప్రస్తుత పరిస్థితి, కేంద్ర జల్‌శక్తిశాఖ తీసుకున్న నిర్ణయాలు, తదిత వివరాలను ఇవ్వాలని సీనియర్ జర్నలిస్ట్, సమాచారహక్కు చట్టం కార్యకర్త ఇనుగంటి రవికుమార్ ఆర్టీఐ ద్వారా కోరారు. అందుకు కేంద్ర జల్‌శక్తిశాఖ తాజాగా సమాధానమిచ్చింది. తెలంగాణ సీఎం చేసిన వినతిపై జనవరి 29నే సీడబ్ల్యూసీ సమాధానమిచ్చిందని, అందుకు సంబంధించిన ఫైనల్ రిప్లై కాపీ > 3వ పేజీలో



## నేడు బీఆర్ఎస్‌లోకి ప్రవీణ్‌కుమార్

పార్టీ అధినేత కేసీఆర్ సమక్షంలో చేరిక

తెలంగాణ ప్రజల విశాల ప్రయోజనాల కోసమే బీఆర్ఎస్‌లో చేరుతున్న

ఎక్కడున్నా బహుజన మహనీయుల సిద్ధాంతాన్ని గుండెల్లో దాచుకుంటా

వాళ్ల కలలను నిజంచేసే దిశగా పయనిస్తా

ఎక్స్‌లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ వెల్లడి

హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ ఎత్తులు చిత్తయ్యాయి. బీజేపీ విరచిత చిత్రం తిరగబడింది. బీఎస్పీతో బీఆర్ఎస్ పొత్తును విచ్ఛిన్నం చేసిన తెల్లారే బీఎస్పీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ సంచలన నిర్ణయాన్ని వెల్లడించారు. తన రాజకీయ భవిష్యత్తుపై శ్రేయోభిలాషులు, ఆప్తులు, అభిమానులతో సమావేశమై రాజకీయ నిర్ణయాన్ని ప్రకటించారు. అందరి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. సోమవారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్నారు. ఈ విషయాన్ని ఎక్స్ వేదికగా ఆదివారం ప్రకటించారు. తెలంగాణ ప్రజల విశాల > 5వ పేజీలో

## 2 గంటలు వెయిటింగ్.. స్పీకర్ కలవలే

దానంపై అనర్హత వేటు పిటిషన్ ఇచ్చేందుకు వెళ్లిన బీఆర్ఎస్ బృందం

ఫోన్ చేసినా అందుబాటులోకి రాలేదు

సీఎం ఒత్తిడే కారణం: పాడి కౌశిక్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): పార్టీ ఫిరాయించిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్‌ను కోరేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేసిన ప్రయత్నం ఫలించలేదు. దానంపై అనర్హత వేటు వేయాలనే పిటిషన్‌ను సమర్పించేందుకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల బృందం స్పీకర్‌ను కలిసేందుకు ఆదివారం అపాయింట్‌మెంట్ కోరింది. సాయంత్రం 6 గంటలకు కలిసేందుకు బీఆర్ఎస్ బృందానికి స్పీకర్ సమయం ఇచ్చారు. దీంతో ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బంగారు లక్ష్మారెడ్డి ఎమ్మెల్యేల నివాస సముదాయంలోని స్పీకర్ నివాసానికి నిర్దేశిత సమయానికి వెళ్లారు. అయితే, స్పీకర్ ఇంట్లో లేకపోవడంతో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 8.30 వరకు అక్కడే నిరీక్షించారు. తాము ఎదురుచూస్తున్నామని పలుమార్లు ఫోన్ చేసినా స్పీకర్ స్పందించలేదని ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. అనంతరం అక్కడి నుంచి ఎమ్మెల్యేలు వెనుదిరిగారు. ఈ సందర్భంగా స్పీకర్ ముందు అపాయింట్‌మెంట్ ఇచ్చి కలవకపోవడం బాధాకరమని పాడి కౌశిక్‌రెడ్డి > 2వ పేజీలో

# నియామకాలు నిలిచేనా?




ఎన్నికల కోడ్‌తో గురుకుల పోస్టింగ్స్‌పై సందిగ్ధత

అలాట్‌మెంట్ ఆర్డర్స్ రద్దవుతాయని ప్రచారం

అలాంటి భయం అవసరంలేదన్న నిపుణులు

ట్రిబ్ నుంచి స్పష్టత కోసం ఎదురుచూపులు

అడ్‌హాక్ పద్ధతిలో పోస్టింగ్స్ ఇవ్వడమే మార్గం?

హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఇటీవల అలాట్‌మెంట్ ఆర్డర్ అందుకున్న గురుకుల అభ్యర్థులకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చే అంశంపై ఇప్పుడు సందిగ్ధత నెలకొన్నది. ఒకవేళ ఎన్నికల కోడ్ ముగిసేవరకూ పోస్టింగ్‌లు ఇవ్వకపోయినా, ప్రత్యేక అనుమతులు తీసుకోకపోయినా సర్వీస్‌రూల్స్ ప్రకారం.. సదరు అభ్యర్థుల అలాట్‌మెంట్ ఆర్డర్లు రద్దయ్యే అవకాశం ఉన్నదని విస్తృతంగా ప్రచారం జరుగుతుండటంతో అభ్యర్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అయితే పలువురు నిపుణులు మాత్రం ఇలాంటి భయాలను కొట్టిపారేస్తున్నారు. 60 రోజుల నిబంధన అనేది పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చిన తేదీ నుంచి మాత్రమే వర్తిస్తాయని చెప్తున్నారు. అయితే అడ్‌హాక్ పద్ధతిలో పోస్టింగ్ ఆర్డర్ ఇచ్చే అవకాశం ఉన్నదని మరోవైపు ఇంకొందరు వివరిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాల్లో తొమ్మిది క్యాటగిరీల్లో మొత్తంగా 9,210 పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టిన తెలంగాణ రెసిడెన్షియల్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ట్రిబ్) ఇటీవల అందులో 8,708 పోస్టులకు ఫలితాలు ప్రకటించింది. ఇందులో 8,304 మంది > 5వ పేజీలో

## ఐదు నిమిషాలు ఆలస్యమైనా ఓకే!

ఎస్సెస్సీ విద్యార్థులకు గ్రేస్ టైమ్

నేటి నుంచే పదోతరగతి పరీక్షలు

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం > 2





## నేడు సుప్రీంకు ఎమ్మెల్సీ కవిత భర్త

## కంటెంప్ట్ అఫిడవిట్ దాఖలు

**అక్రమ అరెస్టుపై సర్వోన్నత న్యాయస్థానంలో సవాల్**

**ఈడీ అధికారుల అన్ని ప్రశ్నలకు కవిత సమాధానం?**

**ఎమ్మెల్సీ కవితను కలిసిన కేటీఆర్, హరీశ్‌రావు, భర్త అనిల్, న్యాయవాది మోహిత్‌రావు**

హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అక్రమ అరెస్టును సవాల్ చేస్తూ సోమవారం ఆమె భర్త అనిల్ సుప్రీంకోర్టులో కంటెంప్ట్ అఫిడవిట్ వేయనున్నట్టు సమాచారం. ఈ నెల 19న కవిత కేసు విచారణకు రానున్న నేపథ్యంలో ఈడీ ఆమెను అక్రమంగా అరెస్టు చేసిందని, అది సుప్రీంకోర్టు గతంలో జారీ చేసిన ఉత్తర్వులకు విరుద్ధమని ఆయన సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించనున్నారు. కాగా, ఆదివారం ఎమ్మెల్సీ కవితను ఢిల్లీలోని ఈడీ కార్యాలయంలో విచారించారు. విచారణ సందర్భంగా ఈడీ అధికారులు అడిగిన ప్రశ్నలకు ఆమె సమాధానం ఇచ్చినట్టు > 3వ పేజీలో

## ఎంపీలు దొంగలైతే.. మీరెలా చేర్చుకున్నారు?

మా పార్టీ నుంచి లాగేసి మీ పార్టీ టికెట్లు ఎలా ఇచ్చారు?

కిషన్‌రెడ్డి నైట్‌వాచ్‌మన్ ఉద్యోగం చేస్తున్నరెందుకు?

దేశమంతా దళితబంధు అమలు చేసే దమ్ముందా?

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు రైతుబంధు ఆగిందా?

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల అమలు ఏమైంది?

మహిళలకు రూ.2,500, రుణమాఫీ ఎటుపాయె?

బీఆర్ఎస్ బలహీనానికి బీజేపీ, కాంగ్రెస్ కుట్రలు

ఎంపీ ఎన్నికల్లో కారు గుర్తుకే రాష్ట్ర ప్రజల ఓటు

మీడియాతో బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి



హైదరాబాద్, మార్చి 17 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ దోపిడీ చేసిందన్న ప్రధాని మోదీ.. మరి తమ పార్టీ ఎంపీలనే ఎలా బీజేపీలోకి చేర్చుకున్నారని బీఆర్ఎస్ నేత రావుల శ్రీధర్‌రెడ్డి సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అభివృద్ధి జరగకపోతే ఎందుకు కండువా కప్పారని నిలదీశారు. దోపిడీదారులు అని ఆరోపించిన తమరే.. వాళ్లను పక్కన పెట్టుకొని మల్కాజిగిరి, నాగర్‌కర్నూల్ సభల్లో ఓట్లు ఎలా అడిగారని కడిగేశారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీ > 3వ పేజీలో